మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




అమెరికన్ స్పెల్-బీ విజేత నల్లగొండ బాలుడు

29 పదాలకు సరైన స్పెల్లింగ్ చెప్పి చరిత్ర సృష్టించిన బృహత్ సోమ

› 11

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


శనివారం SATURDAY 1.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 338 ‖ వెల (Price) రూ.6.50 | హనుమత్ జయంతి

శనివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి ఉదయం 7-24 వరకు, తదుపరి దశమి తెల్లవారుజామున 5-04 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 3-16 వరకు. వర్జ్యం: పగలు 1-46 నుంచి పగలు 3-18 వరకు. రాహుకాలం: ఉదయం 8-57 నుంచి ఉదయం 10-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-51 నుంచి ఉదయం 7-26 వరకు. అమృతకాలం: రాత్రి 10-46 నుంచి రాత్రి 12-16 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## గన్‌పార్క్ చుట్టూ ఇనుప కంచె



తెలంగాణ అమరవీరుల స్థూపం ఉన్న హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద శుక్రవారం ఇనుప కంచె మొలిచింది. ఒకవైపు జూన్ 2న జరుగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు అమరుల స్థూపాన్ని ముస్తాబు చేస్తూనే.. మరోవైపు ఎన్నడూ లేనివిధంగా గన్‌పార్క్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వివాదాస్పదం అవుతున్నది.

# కేసీఆర్ పథకాలు బంద్!

## సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ తూట్లు.. రాష్ట్ర ప్రగతికి బాటలువేసిన స్కీములూ రద్దు



పథకాల నిలిపివేతతో నష్టపోనున్న ప్రజలు

- అంతర్జాతీయ ప్రశంసలు దక్కిన పథకాలకూ మంగళం
- కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, సీఎం బ్రేక్‌ఫాస్ట్ అన్నీ బంద్
- దళితబంధు, బీసీలకు లక్ష, విదేశీ విద్యానిధి మాయం
- పల్లెప్రగతి, పట్టణప్రగతి, సాగునీటి ప్రాజెక్టులకూ అదే గతి
- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలన్న ఆలోచనే కారణమా?

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లుగా తీర్చిదిద్దిన పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్నది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన పథకాలకు సైతం మంగళం పాడుతున్నది. తెలంగాణ బిడ్డలకు కొండంత అండగా నిలిచిన అనేక ప్రజాప్రయోజన పథకాలపై ప్రభుత్వం నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నది. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయాలన్న ప్రతీకారేచ్ఛతో రేవంత్ సర్కార్ తీసుకుంటున్న చర్యలు.. పథకాల లబ్ధిదారులకు శాపంగా మారుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. › 2

### కేంద్రం సాయంతో ఇకపై కిట్?

'కేసీఆర్ కిట్'ను సొంతంగా అందించిన గత ప్రభుత్వం

ఇప్పుడు పీఎంఎంవీవైతో కలిపే యోచనలో కాంగ్రెస్ సర్కార్ › 2



### కొత్త అప్పు 2 వేల కోట్లు

రిజర్వుబ్యాంకుకు ఇండెంట్ పెట్టిన రేవంత్ సర్కార్

5 నెలల్లో 27 వేల కోట్లకు చేరిన రాష్ట్ర ప్రభుత్వ రుణం

ఈనెల 4న ఆర్బీఐ ఆక్షన్ › 2



స్వామి (ఫైల్)



ఉపేందర్ (ఫైల్)

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

**దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక**


**మెదక్, నల్లగొండ జిల్లాల్లో తనువు చాలించిన యువ కర్షకులు**

నిజాంపేట/కేతేపల్లి, మే 31 : ఆశించిన దిగుబడులు రాక, సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఇద్దరు యువ రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలు మెదక్, నల్లగొండ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా నిజాంపేట మండలం రజాక్‌పల్లి గ్రామానికి చెందిన స్వామి (33)కి ఎకరంన్నర వ్యవసాయ భూమి ఉన్నది. గ్రామస్థుల వద్ద రూ.2 లక్షలు › 8వ పేజీలో

## రాజధానిపై 'ఉమ్మడి' వాదన

- పదేండ్లయినా ఏపీకి రాజధాని కరువు
- రేపటితో తీరనున్న 'ఉమ్మడి' గడువు
- హైదరాబాద్‌పై మళ్లీ ఏపీ నేతల కన్ను
- పాతరాగం అందుకుంటున్న నేతలు
- హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని పలువురి వ్యాఖ్యలు
- మండిపడుతున్న తెలంగాణవాదులు

హైదరాబాద్, మే 31(నమస్తే తెలంగాణ): పదేండ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలన్న గడువు జూన్ 2తో ముగుస్తుండటంతో ఏపీ నేతలు మళ్లీ ఉమ్మడి కుట్రలకు తెరలేపుతున్నారు. ఉమ్మడి రాజధాని పేరుతో తెలంగాణపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరికొన్నేండ్లు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలంటూ కుట్రల రాగం ఎత్తుకున్నారు. మొన్నటికి మొన్న వైసీపీ కీలక నేతలు వైవీ సుబ్బారెడ్డి, పెద్దారెడ్డి హైదరాబాద్‌ను మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేయగా, తాజాగా సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కూడా అదే పాట అందుకున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో హైదరాబాద్‌ను పదేండ్ల పాటు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు.



ఈ గడువు ఆదివారంతో ముగుస్తున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌పై హక్కులు కోల్పోతున్నామనే ఆక్రోశంతో దీనిని అడ్డుకునేందుకు తమదైన రాజకీయాలకు తెరలేపుతున్నారు.

### హైదరాబాద్ దక్కకుండా కుట్రలు

ఆది నుంచి ఏపీ నేతల కన్నంతా హైదరాబాద్‌పైనే ఉన్నది. రాష్ట్ర విభజన సమయంలోనే హైదరాబాద్‌ను తెలంగాణకు దక్కకుండా చేయాలని కుట్ర పన్నారు. వారి కుట్రలను ఉద్యమ నేత కేసీఆర్ పటాపంచలు చేశారు. హైదరాబాద్ లేకుండా తెలంగాణ ఇవ్వడమంటే తల కాయ లేకుండా మొండెం ఇవ్వడమేనంటూ › 2వ పేజీలో

### గ్రూప్-1 హాల్‌టికెట్లు నేటినుంచి

ఈ నెల 9న ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి › 8

### ప్రిలిమ్స్ పరీక్షను వాయిదా వేయండి

అభ్యర్థుల ప్రిపరేషన్‌కు నెలరోజుల గడువు ఇవ్వండి

గ్రూప్-1పై టీఎస్‌పీఎస్సీని కోరిన బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్పీ › 8



### 575 కోట్లు ఎగవేసిన 'సోం' డిస్టిలరీ

మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి రుణాలు ఎగవేసిన కంపెనీ

దాన్ని తెలంగాణలోకి ఎలా అనుమతిస్తారు?: క్రిశాంక్ › 5

### ఏసీబీ వలలో అవినీతి చేపలు

పలు ప్రాంతాల్లో దాడులు

పట్టుబడ్డ ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్తు, పోలీసు సిబ్బంది

9 మంది ఉద్యోగుల అరెస్టు › 5



శుక్రవారం వరంగల్ కోర్టు ఎదుట నిరసనకు దిగిన న్యాయవాదులు

## తోరణం తొలగిస్తే రణమే

- చిహ్నాన్ని మార్చే చర్యలను పూర్తిగా విరమించుకోవాల్సిందే
- కాంగ్రెస్ సర్కారుకు ఓరుగల్లు న్యాయవాదుల అల్టిమేటం
- కోర్టు ఎదుట నిరసన.. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు
- హనుమకొండ కాళోజీ జంక్షన్‌లో బీఆర్‌ఎస్ మానవహారం
- కళాతోరణం రాచరికం కాదు... మన రాజసం: దాస్యం › 7

### నేడే లోక్‌సభ ఆఖరి పోరు

ఏడు రాష్ట్రాలు, ఒక యూటీలోని 57 నియోజకవర్గాల్లో పోలింగ్

బరిలో 904 మంది అభ్యర్థులు

ఓటును వినియోగించుకోనున్న 10.06 కోట్ల మంది ఓటర్లు

జూన్ 4న ఫలితాల ప్రకటన › 11

### నేటి సాయంత్రం ఎగ్జిట్ పోల్స్

6.30 తర్వాత అంచనాల వెల్లడి

వివిధ సర్వే సంస్థల ఏర్పాట్లు › 5



వేసవితాపం నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓ వాటర్ స్ప్రింక్లర్ వద్ద సేదతీరుతున్న ప్రజలు

## నాగ్‌పూర్ అగ్నిగుండం

- **56 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత నమోదు.. దేశ చరిత్రలోనే అత్యధికం**
- దేశవ్యాప్తంగా 60 మందికి పైగా మృతి.. బీహార్‌లోనే 32 మంది!
- అల్లాడుతున్న ఢిల్లీ.. వీధుల్లో స్ప్రింక్లర్లతో ఉపశమనానికి ఏర్పాట్లు
- తెలంగాణలోనూ 47 డిగ్రీల పైనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు › 11

### 5 రోజులు వానలు

- తెలంగాణకు ఎల్లో అలర్ట్
- 2న పలు జిల్లాల్లో వర్షాలు
- 5-11 మధ్య నైరుతి రాక

## టెస్కాబ్‌ను అగ్రగామిగా నిలిపా



- మెరుగైన సేవలతో బ్యాంకుల బలోపేతం
- తొమ్మిదేండ్లలో అనేక సంస్కరణలు తెచ్చాం
- కంప్యూటరీకరణ, సైబర్ సెక్యూరిటీలో ఆదర్శం
- పార్టీలతో సంబంధం లేకుండా పనిచేసినం
- నాపై అవిశ్వాసానికి యత్నాలు దురదృష్టకరం
- అందుకే చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నా
- టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు › 5



› 11

### 'పోర్న్‌స్టార్' కేసులో ట్రంప్ దోషే

న్యూయార్క్ కోర్టు సంచలన తీర్పు

మాజీ అధ్యక్షుడికి 11న శిక్ష ఖరారు